# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | జూపాక సుభద్ర కథల్లో ఇతివృత్త వైవిధ్యం | - యం. మల్లమ్మ | 6 |
| 2. | పాత్ర సృజన ప్రకరణ ప్రబంధ వక్రతల పద్ధతి | - ఆచార్య బూదాటి వేంకటేశ్వర్లు | 10 |
| 3. | కాళీపట్నం రామారావు 'యజ్ఞం' కథ:ఆధునికత - హక్కుల చర్చ | - డా॥. వెంకట రామయ్య గంపా | 15 |
| 4. | రారా కథలు - సమాజ జీవిత చిత్రణ | - టి. హజరతయ్య | 21 |
| 5. | సంఘ సంస్కరణవాది మన వేమన | - డా॥. పల్లా కృష్ణ | 24 |
| 6. | పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి - ప్రపంచీకరణ వ్యవస్థ దాకా... | - డా॥. వి. శాంతిలక్ష్మి | 28 |
| 7. | అన్నమాచార్యుల అభ్యదయ భావం | - డా॥. నాయని మల్లికార్జున | 32 |
| 8. | తెలుగు విశ్వవిద్యాలయం సాహితీ పురస్కార నవలలు - కుటుంబ జీవన చిత్రణ | - డా॥. లింగాల మంగమ్మ | 35 |
| 9. | మానవత్వ ప్రబోధంలో నాటకాల పాత్ర | - డా॥. జె.వి.చలపతిరావు | 44 |
| 10. | జీవనగీత - ఒక పరిశీలన | - డా॥. ఆగపాటి రాజ్‌కుమార్ | 48 |
| 11. | జోగులాంబ గద్వాల్ జిల్లా క్షేత్ర సాహిత్యం | - సి. శ్రీనివాసులు | 55 |
| 12. | కె.విశ్వనాథ్ శంకరాభరణం చిత్రంలో చంద్రమోహన్ పాత్ర - నటనా వైదుష్యం | - జి. శ్రీదేవి | 62 |
| 13. | నేటితరానికి నడత నేర్పించే నాటితరం మహానుభావుల 'మహాత్మ పంచకం' | - డా॥. ఎం. హరికృష్ణ & - బియ్యం మల్లీశ్వరి | 65 |
| 14. | గిరిజన నవలలో స్త్రీల ఆర్థిక సమస్యలు | - ఆలకుంట్ల యాదయ్య | 71 |
| 15. | ఎమ్.సి. మేరికోమ్ బాల్యం అభేద్యం - ఆత్మకథ | - డా॥. నందమూరి లక్ష్మీపార్వతి | 77 |
| 16. | వి. ఆర్. విద్యార్థి రచనల్లో సామాజిక స్పృహ | - గడ్డిమీ మల్లేశం | 80 |
| 17. | తెలంగాణ కథా ప్రక్రియ - కె.వి.నరేందర్ కథల్లో వైవిధ్యం | - జి. కృష్ణవేణి | 85 |
| 18. | అంతరంగ ప్రవృత్తి చిత్రీకరణ | - ఆచార్య అయ్యగారి సీతారత్నం | 91 |
| 19. | Political Geste of Women in Contemporary Tamilnadu - A Historical Study | - Mrs. P.Dhanakarthikai & - Dr. T. Asokan | 94 |
| 20. | Social Management Framework of Legal Education in India | - Pooja Ashar & - Sony Kunjappan | 100 |
| 21. | Community and Social Stratuminramad Townlets | - Dr. G. Sathiya Devi | 108 |
| 22. | Untouchable Song | - Dr. M. Koteswar Rao | 112 |

# సంఘ సంస్కరణవాది మన వేమన

- డా॥. పల్లా కృష్ణ , వైస్ ప్రిన్సిపల్, తెలుగు అధ్యాపకులు, సిఎస్ఎస్ఆర్ & ఎస్ఆర్ఆర్ఎమ్
డిగ్రీ & పీ.జీ. కళాశాల, కమలాపురం, కడప జిల్లా.

భారతదేశం ఎందరో ప్రతిభావంతులకు కాణాచి. వారంతా మనకు వివేకం, వివేచన, వైదుష్యం, విజ్ఞానం పంచారు. మానవజాతిని ఆనంద తీరాలకు చేర్చగలిగే ఆలోచనలే మనిషి మనుగడకు కారణం. నేను అనే అల్పమైన ఆలోచనకన్నా మనం అనే భావన ఔన్నత్యానికి గుర్తు. మన వ్యక్తిత్వం దానిపైన్నే నిర్మితమవుతుంది. గొప్ప వ్యక్తులు, ఆలోచనాపరులూ ఈ లోకంనుంచి నిష్క్రమించినా, వాళ్ళ ఆలోచనల అడుగుజాడలు తుఫాన్లకు సైతం మాసిపోనివి. వారి చరిత్ర వర్తమానాన్ని, భవిష్యత్తును ఉజ్జ్వలవంతం చేసేది. అలాంటి ఎందరో మహానుభావులలో "సంఘసంస్కరణవాది మన వేమన" ఉండడదం విశేషం.

తెలుగు సాహిత్య చరిత్రలో వేమన ఒక ప్రత్యేకమైన కవి. వేమ, వేమన, వేమారెడ్డి, వేమన యోగిగా పిలవబడే వేమన జీవించిన కాలం, పుట్టిన స్థలం, చదువు వంటి విషయాలలో భిన్నాభిప్రాయాలు ఉన్నా, ఎక్కువ మంది పరిశోధకులు, విమర్శకుల అభిప్రాయంలో వేమన 17వ శతాబ్దానికి చెందిన కవి అని, రాయలసీమ నివాసి అని చెప్పడం జరిగింది. ఏది ఏమైనా ఆయన జీవితం ఎన్నో ఒడిదుడుకులకు లోనైనదిగా భావించవచ్చు. ఒక సామాన్య మానవుడు అనుభవించే కష్టాలు, బాధలు ఈయన కూడా అనుభవించే ఉంటాడనిపిస్తుంది.

ఒక వ్యక్తి యొక్క జీవన విధానం, సమాజంపట్ల అతని దృక్పథం, సంస్కృతి పట్ల అతని నైతిక కృషి - ఇవన్నీ అతణ్ణి మనుషులకు దగ్గర చేయటమో, దూరపరచటమో జరుగుతుంది. సమాజం నిర్ణయించే నైతిక సూత్రాలు, స్వతంత్ర ఆలోచన గల వ్యక్తుల్ని ప్రభావితం చేయలేవు. అసలు నైతికమైన విలువలు సమాజం నేర్పేవి కావు, అనుభవం ద్వారా వ్యక్తి తనకోసం వికసింపచేసుకొనేవి. సంఘం స్థిరపడి ఉన్న విలువలతో ఏకీభావం లేక పోవచ్చు, ఇలా లేకపోవడమే తన నైజమని విప్పి చెప్పే తత్వాన్నే దార్శనికత అంటారు. అటువంటి దార్శనికులు మన వేమన.

వేమన తాను దర్శించిన సమాజాన్ని క్షుణ్ణంగా జీర్ణించుకున్న మహనీయుడు. కవిగా పద్యాల ద్వారా మనతో ఆ సమాజాన్ని దర్శింపజేసిన దార్శనికుడు. సాధారణంగా మనిషి జీవితంలో ఒకదశకు చేరుకున్న తర్వాత ఎన్నో అనుభూతులతో, అనుభవ సారాలతో జ్ఞానిగా మార్పు చెందుతూ ఉంటారు. ఇలా ప్రతి మనిషి లోనూ మార్పు రావాలని సిద్ధాంతం ఏదీ లేదు కానీ, కొందరిలో నైనా ఈ జ్ఞానం ఎక్కువగా కనిపిస్తుంది. వేమన విషయంలో ఇది నిజమైందని అనుకోవచ్చు. అందుకే వేమనను ఒక మహాజ్ఞానిగా లోకం గుర్తించడం, కీర్తించడం, జరుగుతోంది.

వేమన కవిత్వం ద్వారా తెలిపిన తత్వాల ద్వారా ఆయన మహాజ్ఞాని, మహాకవి, ప్రజాకవి, లోకకవిగా సుప్రసిద్ధులయ్యారు. వీరి కవిత్వాన్ని నిశితంగా గమనిస్తే కేవలం ఊసుపోక రాసినట్లుగా అనిపించదు. లోక సారాన్ని కాచి వడబోసినట్లుగా జీవిత పరమార్థాన్ని విశదపరుస్తాయి. అత్యధిక భాగం ఆటవెలదిలలో సులభమైన శైలి విన్యాసంతో జన హృదయాల్లో నిలిచిపోయే రీతిలో వీరి పద్యాలు రూపుదిద్దుకోవడంతో పండితులనే గాక పామరులను సైతం కట్టి పడేస్తాయి. అంతేకాక ప్రజలలో పేరుకుపోయిన అజ్ఞానాంధకారాన్ని దూరం చేసే విధంగా ప్రజల నాలుకలపై వీరి పద్యాలు తాండవమాడతాయి. అందుకే వేమన సంఘసంస్కరణవాదిగా, ప్రజాకవిగా కీర్తింపబడ్డారు.

"సమాజాన్ని పట్టించుకొని, సమాజంలోని సమస్యల్ని

గుర్తించి, ఆ సమస్యల్ని తన కవిత్వంలో వర్ణించడం ప్రజాకవి మొట్టమొదటి లక్షణం'' అని, కారణాలు చెప్పడం, ఖండించడం, పరిష్కారాలను దర్శించడం వంటి లక్షణాలు కలిగి ఉండడంచే ప్రజాకవిగా వేమనను చెప్పవచ్చని డా.ఎన్.గోపి గారు ''ప్రజాకవి వేమన'' గ్రంథంలో తెలియజేశారు.

ఒక యోగిగా, భోగిగా, అద్వైతిగా, జ్ఞానిగా అనేక కోణాల్లో వేమనను మనం దర్శించవచ్చు.గతానుగతికంగా సాగిపోతున్న సమాజాన్ని సమాజం మోస్తున్న వెర్రిమొర్రి మూఢనమ్మకాలను అశాస్త్రీయమైన విశ్వాసాలను శాస్త్రీయ దృష్టితో ప్రశ్నించారు వేమన. అసమంజసమైన సామాజిక నియమాల్ని నిర్దాక్షిణ్యంగా ఖండిస్తాడు. అంటరానితనాన్ని ఘోరమైనన అపరాధంగా భావించారు, అంతేకకుండా వర్ణ భేదాలతో, ఆర్థిక అసమానతలతో వ్యక్తుల మధ్య పెద్ద అగాథం సృష్టించబడుతుందని అన్నారు.

## సంఘసంస్కరణవాదిగా వేమన :

జీవితంలో ఎందరో విభిన్న జీవిత దృక్పథం గల వాళ్ళు మనకు ఎదురవుతుంటారు. కొత్త భావనల్ని, కొత్త దారుల్ని చూపిస్తారు, మన వెనకున్న చరిత్రకు ఆనవాళ్ళుగా నిలబడుతారు. అన్ని మలుపుల్లోను స్ఫురణకు వస్తూ ఉంటారు. ప్రతి జీవితం దేశకాల ప్రభావాలకను గుణంగా మార్పు చెందుతూ ఉంటుంది, వేమన కవిత్వంలో ఇలాంటి వ్యక్తిత్వాలు, ఎన్నో జీవిత సత్యాలతో పాటు వ్యక్తిత్వ వికాసం, సంస్కరణ తత్త్వం బాగా కనిపిస్తుంది.

ముఖ్యంగా సంఘంలో మనుషులలో పేరుకు పోతున్న అజ్ఞానాన్ని తొలగించే విధంగా వేమన అనేక సందర్భాలలో తమ పద్యాల ద్వారా వెల్లడించారు. వర్ణవ్యవస్థకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన అభ్యుదయవాది వేమన. అలాగే ఆరోజుల్లో సమాజంలో బాగా పేరుకుపోయిన అంటరాని తనాన్ని ఘోరమైన అపరాధంగా ఘోషించారు.

''మాలవాని నేల మరి మరి నిందింప
ఒడలనున్న మాంస మొకటికాదె''
''జాతిభేద మెంచి జన్మముల్ తెలియక
ముక్తిగానలేరు మూర్ఖజనులు'' అంటూ వర్ణ వ్యత్యాసాలను నిరసించారు. అంతేగాదు మనిషి జీవితంలో దర్శించాల్సిన జీవిత సత్యాలను, ముక్తి మార్గాలను, ధర్మ సూక్ష్మాలను స్పష్టంగా తెలియజేశారు.

అనువుగాని చోట అధికుల మనరాదు
కొంచె ముండు టెల్ల కొదువ గాదు
కొండ అద్దమందు కొంచెమై యుండదా

అంటూ మనిషి జీవితంలో అన్ని ప్రదేశాలలోనూ, అన్ని సందర్భాలలోనూ తనే గొప్ప అనే భావనతో ప్రవర్తించడం మంచిది కాదని, మనకు మనం అనువు కాని చోట గొప్పవాళ్లం అని చెప్పుకోకూడదంటారు. అంతేగాక చిన్నతనంగా అన్పించినా, అవమానమయిందని భావించ నక్కర లేదని, పెద్దదైన కొండ సైతం అద్దంలో కొంచెంగానే కనిపిస్తుందంటారు.

ఆలి వంకవార లాత్మ బంధువు లైరి
తల్లి వంకవారు తగినపాటి
తండ్రి వంకవారు దాయాదు లైరయా - అంటూ భార్యవైపు వారు ఆత్మీయులౌతారని, తల్లి వైపువారు అంతంత మాత్రమేనని, తండ్రివైపు వారు పగవారౌతారని చెప్పడంలో గొప్ప జీవిత సత్యం దాగుంది. ఆ జీవిత సత్యం ఈనాడు మనకు ప్రస్ఫుటంగా సమాజంలో కనిపిస్తూనే ఉంది.

ఆలుసుతులు మాయ అన్నదమ్ములు మాయ
తల్లి తండ్రి మాయ తానుమాయ
తెలియ నీదు మాయ దీనిల్లు పాడాయ - అంటూ జీవిత అంతిమ సత్యం తెలిసిన వారికి భార్యాపిల్లలు, అన్నదమ్ములు, తల్లిదండ్రులు, చివరికి తాను కూడా మాయే అన్న జ్ఞానం కలుగుతుంది. ఈ శరీరం పాడుగాను, ఈ మాయ ఏమీ తెలుసుకోనీయదు. భవబంధాలు మనిషిని అంతిమ సత్యానికి దూరంగా నిలబెడతాయని, మాయ చేత మనుషులు దాన్ని గ్రహించలేకున్నారని విశదపరుస్తారు.

ఆశచేత మనుజులాయువు గలనాళ్లు
తిరుగుచుందురు భ్రమ త్రిప్పలేక
మురికిభాండమందు ముసరు నీగల భంగి - అంటూ మురికి కుండలోని తిండికోసం ఈగలు ముసురుకొన్నట్లు ఆయుస్సు ఉన్నన్ని దినాలు మనిషి ఆశతో తిరుగుతూ ఉంటాడని, భ్రాంతిని వదలలేడని చెబుతారు. ఏది శాశ్వతమో ఏది అశాశ్వతమో గ్రహించలేని మనుషులు, ఆశా వ్యామోహంలో అశాశ్వతమైన ఆశలపై ప్రయాణం చేస్తున్నాడని చెబుతారు. నేటి కాలంలో మనుషులు అనంతమైన ఆశలతో, వాటిని తీర్చుకోవడంలో తమ అమూల్యమైన జీవితాన్ని అధిక భాగం వృధాగా ఖర్చు చేసుకుంటున్నాడని చెప్పవచ్చు.

ఇంద్రియములు బట్టి ఈడ్చుచు నుండగా
వెర్రి మనుజుదేల వెదకు శివుని
ఇంద్రియముల రోసి ఈశుని జూడరా - అంటూ ఇంద్రియాలు లాగుతూ ఉంటే వెర్రిమనిషి శివుని కోసం వెతకడం వీలుకాదు. ఇంద్రియాలను అదుపులో ఉంచు కొని శివుణ్ణి చూడాలి. మనిషి ఎపుడైతే తన ఇంద్రియాలను తన అదుపులో ఉంచుకుంటాడో అపుడే గదా మోక్షం గురించిన ఆలోచన చేయగలడు. తన ఇంద్రియాలు తన ఆధీనంలో లేనపుడు భగవంతుని ఎలా దర్శించ గలడు, అతన్ని చేరుకోగల మార్గాలను ఏవిధంగా కనుగొన గలడు. ఆత్మజ్ఞానం కలగాలంటే ఇంద్రియాలను కట్టడి చేసుకోగలగాలి అంటారు.

ఎన్ని తనువులైన మృతికి నడ్డము గావు
మృతిని గెలువలేని యెరుకలేల
దొంగరీతిగాక దొరకునా మోక్షంబు
ఎన్ని శరీరాలైనా చావును తప్పించుకోలేవు. చావును గెలవలేని యెరుక వృథా దొంగ యిల్లిల్లూ దూరి వస్తూ వున్నట్లు జీవుడు పుడుతూ గిడుతూ ఉంటాడు. మోక్షం మాత్రం దొరకదు అంటారు వేమన. నిజమే కదా, మనిషి చావకుండా తప్పించు కోవాలని ప్రయత్నించడం వృధా ప్రయాసే అయినట్లు, ఎరుక సంపాదించని మనిషి జీవితం కూడా వృధానేకదా. మోక్షం సాధించడానికి ఎన్ని దొంగదారులతో ప్రయత్నించినా మోక్షం దొరుకుతుందా? అని ప్రశ్నిస్తారు.

కలిమినాడు నరుడు కానడు మదమున
లేమి నాడు పెట్ట లేదు మొదలె
కలిమి లేమి లేని కాలంబు కలుగునా - అని సంపద ఉన్నప్పుడు కంటి కావరంలో దానం చేయాలని తెలుసు కోలేడని, ఆ సంపద లేనప్పుడు మొదలు పెట్టడానికే అసలు లేదు. కలిమి లేములు మానసిక రుగ్మతలని తెలియలేడని అంటారు. సంపద మనిషిని మాయలో జీవించేలా చేస్తుంది. అపుడు మనిషి తనలోని కుబుద్ధి చేత మంచి చెడులు తెలుసుకోలేక ప్రవర్తిస్తాడు. తన దగ్గర సంపద లేనినాడు తోటి వారికి సాయం చేయాలని ఉన్నా చేయలేడు. కష్టాలైనా, సుఖాలైనా వస్తాయి, పోతాయి అన్నింటిని సమానంగా తీసుకుని సమంగా ప్రవర్తించినపుడే మనిషి మహనీయుడు అవుతాడు.

చదివి చదివి చదివి చావంగ నేలను
చావులేని చదువు చదువ వలయు
చదువు మర్మమెరిగి చదివిన చదువురా అంటూ చదివి చదివి చదివి చావడమెందుకు. చావులేని చదువు చద వండి, చదువులోని మర్మం అంటే, మరణాన్ని అధిగ మించడానికి చదివే చదువే చదువు క్రింద లెక్క అంటారు వేమన. అందరూ చదువు కోవడంలో సఫలత చెందలేరు. ఎందుకంటే కొందరు సంపాదనే పరమాధిగా చదువుతారు. మరి కొందరు పేరు కోసం చదువుతారు. కానీ అతి కొద్ది మంది మాత్రమే చదువులోని అంతస్సూత్రం ద్వారా ఆత్మ జ్ఞానం పొందగలుగుతారు. మనిషి జీవితం అత్యున్నత మైంది. అత్యంతం విలువైనది. అంతటి ఘనమైన జీవితాన్ని సమగ్రంగా, సంపూర్ణంగా వినియోగించుకోవాలి. "జీవితమంటే పరిపూర్ణంగా జీవించడమే" అంటారు మేధావులు.

చిప్పలోన బడ్డ చినుకు ముత్యంబయ్యె
నీటబడ్డ చినుకు నీళ్ల గలిసె
ప్రాప్తమున్న చోట ఫలమేల తప్పురా - చిప్పలో పడిన చినుకు ముత్యమవుతుంది. నీళ్లలో పడిన చినుకు నీటిలో

కలిసి పోతుంది. ప్రాప్తం ఉంటే ఫలితం తప్పిపోదు అంటారు కవి. సరేనా దారిలో ప్రయణించినపుడేగదా జీవితానికి సార్థకత చేకూరుతుంది. మంచి మార్గంలో కష్టపడుతూ పోతే ఫలితంకూడా మనదరి చేరకుంటుందా అని అంటారు. దక్కవలసింది ఎప్పటికైనా దక్కేతీరుతుంది గదా.

చిప్పలోన బడ్డ చినుకు ముత్యంబయ్యె
నీటబడ్డ చినుకు నీళ్ల గలిసె
ప్రాప్తమున్న చోట ఫలమేల తప్పురా - చిప్పలో పడిన చినుకు ముత్యమవుతుంది. నీళ్లలో పడిన చినుకు నీటిలో కలిసి పోతుంది. ప్రాప్తం ఉంటే ఫలితం తప్పిపోదు అంటారు కవి. సరేనా దారిలో ప్రయణించినపుడేగదా జీవితానికి సార్థకత చేకూరుతుంది. మంచి మార్గంలో కష్టపడుతూ పోతే ఫలితంకూడా మనదరి చేరకుంటుందా అని అంటారు. దక్కవలసింది ఎప్పటికైనా దక్కేతీరుతుంది గదా.

భూమిలోన బుట్టు భూసార మెల్లను
తనువులోన బుట్టు తత్వమెల్ల
శ్రమములోన బుట్టు సర్వంబు తానౌను - భూమిలో భూసారం పుట్టినట్లే, తనువులో తత్వం పుడుతుంది. అలాగే శ్రమము యొక్క ఫలితమంతా బ్రహ్మమనే తెలియాలి. శ్రమైక జీవితంలోనే సమస్తముందన్న అనుభవ సారాన్ని గ్రహించినపుడే మనిషి మహా తాత్త్వికుడు కాగలడు. మనిషి తనను గురించి ఆలోచిస్తే, ఎదుగుదల, అహంకారం, స్వార్థంలాంటివన్నీ మనసుపై స్వారీ చేస్తాయి. ప్రకృతిని శ్రద్ధగా పరికిస్తే బుద్ధి వికసించి తానేమిటో అర్థమవుతంది. ఒదిగి ఉండడం, అణకువ, త్యాగం లాంటి ఉత్తమ గుణాలు అలవడతాయి. మనిషి భౌతిక అందానికి ప్రాధాన్యమిస్తూ, కనిపించని అంతఃకరణ పట్ల సావధానంగా ఉండమని ఒక సూచన ఉంది. కాని మనిషి బహిఃప్రపంచంతో గడిపే లావాదేవీలతో తన ఉనికి పైకో, కిందికో దిగజార్చుకుంటున్నాడు.

మానవ సమాజం ఒక జీవనది లాంటిది. నది పైపైకి నిశ్చలంగా ఉన్నట్లు కనిపించినా నిరంతరంగా ఉందులోని నీరు మారుతూ వేగంగా ముందుకు సాగుతూనే ఉంటుంది. పరివర్తన చెందుతున్న బాహ్య జగత్తుకను గుణంగా మనిషి మారితేనే జీవితం చైతన్యవంతమవుతుంది.

వేమన పద్యాలలో కనిపించే మరికొన్ని అంశాలు నీతి, హేళన, తాత్త్విక దృక్పథం. కవి అంటే " కవి:క్రాంతదర్శి". తనకంటే ముందున్న రచనల్ని అవగాహనంచేసి, తన కాలపు కవులు చెప్పనివి చెపుతూ భవిష్యత్తును ఊహించి చెప్పేవాడు కవి. సామాజిక సమస్యల్ని పరిష్కరించే సూచనలు, రుగ్మతల్ని రూపుమాపే హేతువాదిత్వం, మార్గదర్శకత మొదలైన వాటిని రసభావబంధురంగా చెపేవారే కవి. సార్వకాలికతతో పాటు సార్వజనీనతను గర్భీకరించుకొని సత్యం సుందర సమన్వితమై ఉండాలి. వేమన పద్యాల్లో ఈ అంశాలు మనం గమనించవచ్చు.

తళుకు బెళుకు రాళ్ళు తట్టెడేల
చదువ పద్యమరయ చాలదా ఒక్కటి
విశ్వదాభిరామ వినురవేమా

ఒక్కటికాదు వేలకొద్దీ నిక్కమైన నీలాలను తెలుగు ప్రజలకు ప్రసాదించాడు వేమన. ఆదికాలంలో తిక్కన, మధ్యకాలంలో వేమన, ఆధునిక కాలంలో గురజాడ అప్పారావు మన తెలుగులో మహాకవులు అన్నాడు శ్రీశ్రీ.

**ఆధార గ్రంథాలు :**

1. ప్రజాకవి వేమన - డా. ఎన్.గోపి.
2. వేమన పద్యాలు - ఆచార్య జి. శివారెడ్డి.
3. సీమ సంప్రదాయ కవుల వాఙ్మయ చరిత్ర - డా.ఎన్.రామచంద్ర.

★★★